www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 4, సెప్టెంబర్ 2025 | పేజీలు 4

## పాలమూరులో యూరియాకు దిక్కులేదు

- బిఆర్ఎస్‌ని రేవంత్‌రెడ్డి టిడిపితో పోల్చడం విడ్డూరంగా ఉంది
- కాంగ్రెస్ వైఫల్యం వల్లే కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకుపోతోంది
- రేవంత్ 52సార్లు ఢిల్లీ వెళ్లి ఒక్క రూపాయి తేలేదు
- సీఎంకు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పూర్తి చేయాలి: నిరంజన్ రెడ్డి



3

# సత్యన్నా.. బాగున్నావా..!

## మొగిలికి సీఎం రేవంత్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

సత్యన్నా.. ఏం సంగతి అంతా బాగేనా అంటూ పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన డిసిసి కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి సత్యారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా పలకరించారు. మహబూబ్నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల దగ్గర ఎస్జిడి ఫార్మా ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి సమీపంలో మొగిలి సత్యారెడ్డికి చెందిన హరివిల్లు హోమ్స్ వారి నూతన వెంచర్ సువన హరివిల్లు హోమ్స్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి హెలిపాడ్ ఏర్పాటు చేశారు. తన వెంచర్ లోనే హేలిపాడు ఉండడంతో పాటు ముఖ్యమంత్రికి ఎప్పటినుంచో సత్యా రెడ్డి అత్యంత సుపరిచితులు కావడం అలాగే ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి అత్యంత సన్నిహితుడు కూడా కావడంతో రేవంత్ రెడ్డి దగ్గరికి సత్యారెడ్డిని తీసుకువెళ్లి పరిచయం చేయబోతుండగానే తనకెందుకు తెలియదు సత్తన్న అంటూ రేవంత్ రెడ్డి సంబోధించడంతో సత్యారెడ్డి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు తరచూ సత్యారెడ్డి ఆయనను కలిసేవారు. ఆ సాన్నిహిత్యం ఉండడంవల్ల ముఖ్యమంత్రి హోదాలో సత్యారెడ్డిని చూసిన వెంటనే అంటూ ఆప్యాయంగా పలకరించడంతో సత్యారెడ్డి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.






4

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

## విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్

- శ్రీపురం పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

4





# కవిత వ్యవహారం కుటుంబ డ్రామా

- కాళేశ్వరం అవినీతి దాచేందుకు నాటకం
- కుటుంబ సమస్యల్ని పరిష్కరించుకోలేని ద కేసీఆర్ బలహీన స్థితిలో ఉన్నారా
- బీఆర్ఎస్ మహిళా నేతలు జాగ్రత్తగా ఉండాలి... కవితను విమర్శిస్తే నష్టపోతారు
- మంత్రి సీతక్క

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 3:** మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం మొత్తం ఒక పెద్ద కుటుంబ డ్రామా అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నాటకాలు ఆడుతున్నారని ఆమె విమర్శించారు.అక్రమ సంపాదన, అవినీతి డబ్బు పంచుకోవడంలో వచ్చిన విభేదాలే ఈ డ్రామాకు కారణమని సీతక్క అన్నారు. "సంతోష్ రావుకు బినామీ అయిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వేల కోట్లు సంపాదించారని కవితే స్వయంగా ఆరోపించారు. అదే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గత ఎన్నికల్లో ములుగులో నన్ను ఓడించడానికి వందల కోట్లు ఖర్చు పెట్టాడు. కవిత చేసిన ఈ బినామీ ఆస్తుల ఆరోపణలపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు?" అంటూ ఆమె నిలదీశారు.అలాగే, కేటీఆర్ ప్రోత్సాహం లేకుండా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సాధ్యమేనా? అని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్న కవిత... ఇప్పుడు హరీశ్ రావు, సంతోష్ రావులను టార్గెట్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ మహిళా నేతలు అప్రమత్తంగా ఉండాలని సీతక్క హితవు పలికారు. "రేపు కేసీఆర్ కుటుంబం మొత్తం మళ్లీ ఒక్కటవుతుంది. అనవసరంగా కేసీఆర్, కేటీఆర్ దృష్టిలో పడాలని కవితను విమర్శిస్తే మీకే నష్టం. అలా నోరు జారిన మహిళా నాయకులు కచ్చితంగా నష్టపోతారు" అని ఆమె హెచ్చరించారు.తన ఓటమి విషయాన్ని కూడా సీతక్క ప్రస్తావించారు. ములుగులో తన పరాజయం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బినామీ డబ్బు కారణంగానే తాను ఓడిపోయానని పేర్కొన్నారు.తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్, తన ఇంట్లోని నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించుకోలేని బలహీన స్థితిలో ఉన్నారా?" అని సీతక్క ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతి బండారం బయటపడేసరికి, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు సృష్టించి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు.





# రెండేళ్లలో మరో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

- భద్రాద్రి కొత్తగూడెం బెండాలపాడులో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ఆవిష్కరణ
- గడచిన పదేళ్లలో ప్రతి ఏడాది 2 లక్షల ఇండ్లు కట్టుంటే ఇప్పటికి 20 లక్షల ఇండ్లు ఉండేవి
- సీఎం రేవంత్‌రెడ్డి

**అశ్వారావుపేట ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 3:** వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో మరో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెండాలపాడులో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలతో కొద్దిసేపు గడిపారు. గృహ ప్రవేశం చేసిన ఇండ్లను ఒక్కొక్కటిగా పరిశీలించారు. కు



టుంబ సభ్యులతో కలిసి చాప మీద కూర్చొని వారిచ్చిన అల్పాహారం తీసుకున్నారు. గృహ ప్రవేశం చేసిన కుటుంబాలకు చీరలను బహూకరించారు. గృహ ప్రవేశం చేసిన సందర్భంగా కుటుంబ సభ్యుల అనుభూతిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అందరూ సంతోషంగా ఉన్నారా. సన్నబియ్యం వస్తున్నాయా. రేషన్ కార్డులు వచ్చాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని ప్రశ్నించినప్పుడు 312 ఇండ్లు మంజూరైనట్టు ఆనందంగా చెప్పారు. ఇండ్లు మంజూరైన వారంతా సంతోషంగా, చల్లగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ పిల్లలను బాగా చదివించాలని, వారికి పెళ్లిళ్లయ్యాక వారికీ ఇండ్లిస్తామని చెప్పారు. గృహ ప్రవేశం చేసుకున్న ముహూర్తాన చిరు జల్లులు కురవడం శుభసంకేతమని అన్నారు. గడిచిన పదేండ్లలో ఏటా రెండు లక్షల ఇండ్లు కట్టినా రాష్ట్రంలో ఇప్పటికి 20 లక్షల ఇండ్లు పూర్తయ్యేవని అన్నారు. మొదటి విడతగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని చెబుతూ, వచ్చే రెండేండ్లలో మరో నాలుగున్న లక్షల ఇండ్లిస్తామని ప్రకటించారు.

# పాలమూరు అభివృద్ధే నా నైతిక ధర్మం

- కరవు, వలసల పాలమూరు ఇప్పుడు విద్యా, పరిశ్రమల హబ్‌గా మారాలి
- 14 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల మంజూరు
- కార్నింగ్ టెక్నాలజీస్ కొత్త యూనిట్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

**పాలమూరు, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 3:** కరవు, కాటకాలతో అల్లాడుతున్న ఉమ్మడి పాలమూరు పేదరికాన్ని పరిశీలించడానికి విదేశాల నుంచి బృందాలు వచ్చే పరిస్థితి నుంచి జిల్లాను సమున్నత స్థానంలో నిలబెట్టడం తన నైతిక ధర్మమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దాల కరవు, వెనుకబాటుతనం, వలసల నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి రూపంలో దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్య, నీటి పారుదల, ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉమ్మడి పాలమూరును ఉన్నత స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని వేముల గ్రామంలో ప్రఖ్యాత ఎస్‌జీడీ – కార్నింగ్ టెక్నాలజీస్ సంస్థ నిర్మించిన నూతన యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లాకు నూతన పరిశ్రమలకు రాబోతున్నాయి. స్థానిక యువతకే కాదు, రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ జిల్లా వేదిక కాబోతోంది. పాలమూరు జిల్లా అంటే ఒకనాడు వలసలకు మారుపేరు. దేశంలో ఎక్కడ ఏమూలన ప్రాజెక్టులు కట్టినా వాటి నిర్మాణాల్లో పాలమూరు కూలీలు భాగస్వాములయ్యారు. విద్యావకాశాలు, నీటి వసతులు లేని కారణంగా పాలమూరు బిడ్డలు కూలీలుగా దేశం నలుమూలలకు వలసపోయేది. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కల్వకుర్తి ఎత్తిపోతల, జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా వంటి ఏ ప్రాజెక్టులూ పూర్తికాలేదు. ఆనాడు సోనియా గాంధీ పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా, దానికి ఇంజనీరింగ్ కాలేజీగానీ, లా కాలేజీ గానీ లేని కారణంగా అది పీజీ కాలేజీ స్థాయిలోనే మిగిలిపోయింది. హైదరాబాద్ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణా రావు తర్వాత 70 ఏండ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడు. ఈనాటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. శశభిషలకు తావులేకుండా, జిల్లాకు బాసర తర్వాత రెండో ట్రిపుల్ ఐటీని ఈ జిల్లాలో ఏర్పాటు చేశాం. ఇంజనీరింగ్, లా, మెడికల్ కాలేజీ వచ్చినా, వెనుకబడిన ఈ ప్రాంతంలో, ఇక్కడి పేద పిల్లలకు అందుబాలోకి తేవాలని ప్రయత్నిస్తున్నాం.పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరుచేశాం. మొదటి యంగ్ ఇండియా స్కూలుకు షాద్‌నగర్‌లోనే శిలాఫలకం వేశాం. వలసలు పోయే మనం, మన తలరాతలను మార్చుకోవాలి. మన తలరాతను మార్చేది విద్య మాత్రమే. పాలమూరు జిల్లా నుంచి పిల్లలు విద్యా రంగంలో పైకి రావాలి. ఎదగాలంటే చదవాలి, చదవాలంటే వసతులు పెరగాలి. ఆ బాధ్యత నేను తీసుకుంటా. విద్యకు నిధులు అందించడంలో వెనుకడుగువేసేది లేదు. గ్రీన్ ఛానెల్‌లో నిధులు కేటాయించి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయించే ప్రయత్నం చేస్తున్నాం. ఉద్ధండాపూర్, మక్తల్ నారాయణపేట్, కొడంగల్ ప్రాంతాలకు నీళ్ల కోసం 2014లోనే జీవో 69 ద్వారా ప్రాజెక్టును తెచ్చుకుంటే, గత పాలకులు పదేండ్లు ఆ ప్రాజెక్టును అడ్డుకున్నారు. ఈ ప్రాంతానికి అన్యాయం చేశారు. ఆ ప్రాజెక్టును ఇప్పుడు ముందుకు తీసకెళుతుంటే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.భూములు కోల్పోతున్న రైతులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి. మంత్రిని పది రోజులు టైమ్ తీసుకొని రైతులతో మాట్లాడాలి. భూమి కోల్పోయే ప్రతి రైతును పిలిచి మాట్లాడాలి. వారికి న్యాయం చేద్దాం. కలెక్టర్ ద్వారా అండర్ టేకింగ్ ఇప్పించాలి. పాలమూరు రైతాంగానికి నష్టం జరిగితే నాకు, నా మంత్రులు, ఎమ్మెల్యేలకు నష్టం జరిగినట్లే. మీకు న్యాయం చేసే బాధ్యత నాది. నారాయణపేట్, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లకు సూచన, రైతులను కార్యాలయాలకు పిలవడం కాదు. అధికారులే క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను కలవాలి. రైతులతో మాట్లాడి ఒప్పించండి. మంచి నష్టపరిహారం ఇచ్చి ఒప్పించండి. నిధులకు ఇబ్బంది ఉన్నప్పటికీ పాలమూరు జిల్లా ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా నిధులు అందిస్తున్నాం. బ్రహ్మోస్ మిస్సైల్ ఇక్కడ ఉత్పత్తి చేస్తే, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. రెసిడెన్షియల్ స్కూళ్లతోపాటు, ఏటీసీలు అందుబాటులోకి తెచ్చి, యువతకు నైపుణ్యాలు నేర్పిస్తున్నాం. పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఏటీసీలు ఉండాల్సిందే. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, లోక్‌సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలమూరులో యూరియాకు దిక్కులేదు

**-బిఆర్ఎస్ పార్టీని రేవంత్ రెడ్డి టిడిపి తో పోల్చడం విడ్డూరంగా ఉంది.**
**-కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం మూలంగా కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకుపోతోంది.**
**-రేవంత్ రెడ్డి 52 సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఒక్క రూపాయి తేలేదు.**
**-సీఎం కు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పూర్తి చేయాలి.**
**-వ్యక్తిగత ప్రతిష్ట కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారు.**
**-సీఎం పాలమూరు పర్యటనలో చేసిన ఆరోపణలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పంటల కాలం ముగుస్తున్నా పాలమూరులో యూరియా కొరత తీర్చలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటనలో చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. యూరియా కోసం రైతులు తండ్లాడుతుంటే అసలు యూరియా కొరత లేదని రేవంత్, యూరియా కోసం రోడ్లమీదకు వచ్చినవారు రైతులు కాదని వ్యవసాయ మంత్రి, యూరియా సమస్యను పెద్దగా చిత్రీకరిస్తున్నారని ఇంకో మంత్రి అనడం వారి చిత్తశుద్ధి, నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం మూలంగా కృష్ణా నీళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎత్తుకుపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి 52 సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఒక్క రూపాయి నిధులు గాని, ఒక కొత్త కళాశాల గాని తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలమూరు ఎక్కడినుండి ఎక్కడికి వెళ్ళింది పాలమూరులో నివసించి ఉంటే తెలిసేదని రేవంత్ కు చురకలంటించారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీరు, పారిశుద్ధ్యం గ్రామాల నుండి మండలం, మండలం నుండి జిల్లాలకు రహదారులు నిర్మించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేసింది కేసీఆర్ హయాంలోనే అన్నది మరచిపోవద్దని హితవు పలికారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత ప్రతిష్ట కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారని అలాగే కొడంగల్ ఎత్తిపోతలను ఎన్జీటీలో కేసులు వేశారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీని రేవంత్ రెడ్డి టిడిపి తో పోల్చడం విడ్డూరంగా ఉందని చెప్పారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం

**- ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 3:

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్లో గురువారం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆమోదంతో ఎంపిక చేసిన వివిధ స్థాయిల ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కేజీబీవీల పాఠశాలలకు చెందిన 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి లు ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానం చేయనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.



నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల అధిక సంఖ్యలో హాజరుకావాలని డీఈఓ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

# వాగులో తప్పిన ముప్పు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకష్ న్యూస్) సెప్టెంబర్ 2:

అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి ప్రధాని వాగు దగ్గర వాగులు తప్పిన పెనుముప్పు వల్ల ట్రాక్టర్ డ్రైవర్ ప్రాణాలతో బ్రతికి బయటపడడంతో పలువురు ఊపిరిపించుకున్నారు. మన్నె వారి పల్లి



దేవరకొండ ప్రధాన మార్గం లో వాగు ఉంది. వరద ప్రవాహం అధికంగా వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అతి ఉత్సవంతో ఈ వాగును దాటేందుకు ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ ఇంజన్ వరదల్లోకి దూసుకెల్లడం పట్ల కల్వర్టు గేటు అడ్డుపడడంతో డాక్టర్ నీటిలో కి వెళ్లకుండా ఆగిపోవడం చూసి ట్రాక్టర్ డ్రైవర్ అక్కడ నుండి ప్రాణాలను కాపాడుకొని బయటపడ్డాడు. ఇట్టి విషయం చూసిన పలువురు ప్రయాణికులు, గ్రామస్తులు డాక్టర్ డ్రైవర్ వరద తాకిడి నుండి బయటపడడంతో ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు. బయటికి వచ్చిన ట్రాక్టర్ డ్రైవర్ను ఘాటుగా మందలించారు.



# ఇంద్ర క్రాంతి పథకం, ఐకెపి ఉద్యోగులు బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలి

**- సంఘంలో లేని సభ్యులను గ్రామాలలో మహిళా సంఘాల్లో చేర్పించాలి**
**- గ్రామాల్లో వివోఏ లు సంఘాలకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి**
**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 3:



ఇందిరా క్రాంతి పథకం, ఐకెపి ఉద్యోగులు బాధ్యతయుతంగా విధులు సక్రమంగా నిర్వహించాలని, గ్రామంలో సంఘంలో లేని సభ్యులను మహిళా సంఘాలలో సభ్యులుగా చేర్పించే బాధ్యత వివోఏ చూసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉప్పునుంతల, అమ్రాబాద్, పదర మండలాలకు ఏపీఎంలు, సీసీలు, మండల మహిళా సమితి అధ్యక్షులు, వివోఏలతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల్లో మహిళా ఓటర్ల ప్రకారం పంచాయతీల వారీగా సర్వే చేసి, సంఘం బయటనున్న నిరుపేద మహిళలకు తక్షణమే గుర్తించి ఆ తర్వాత కలిగిన వారికి సంఘాల్లో చేర్పించాలని సూచించడం జరిగింది. ఐకెపి ఉద్యోగులు బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. మహిళా సంఘాల బలోపేతమే ఐకెపిల ప్రధాన లక్షమన్నారు. మహిళ సాధికారత కోసం సంక్షేమ కార్యక్రమాలకు మహిళా సంఘాలలో విస్తృతంగా అమలు చేయాలన్నారు. సంబంధిత అధికారులు విధులు, బాధ్యతలు, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు. మహిళా ఆర్థిక అభివృద్ధి సాధికారతే ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎపీఎంలు, సీసీలు, మండల మహిళా సమైక్య అధ్యక్షులు పాల్గొన్నారు.

# భేతి చంద్రరెడ్డి పెద్దకర్మ

ఉప్పల్, సెప్టెంబరు 3, నేటి ఫోకస్ న్యూస్:



ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి తండ్రి భేతి చంద్రరెడ్డి పెద్దకర్మ బుధవారం నగరంలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులతో పాటు పలువురు నాయకులు కూడా హాజరయ్యారు. కాటిపల్లి రవీందర్ రెడ్డి, మేడల మల్లికార్జున గౌడ్, రఘుపతి, భాస్కర్ ,భాను మాదిగ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించారు.

# విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

- శ్రీపురం పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆరా
- కలెక్టర్ ఆకస్మిక పర్యటన పట్ల విద్యార్థుల్లో ఉత్సాహం

%- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 3:

నాగర్‌కర్నూల్ జిల్లా మండల కేంద్రంలోని శ్రీపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. భోజనం నాణ్యంగా ఉందా..? మెనూ ప్రకారం ప్రతి రోజు సరైన వంటకాలు అందుతున్నాయా...? అని విద్యార్థులను స్వయంగా దగ్గరుండి ప్రశ్నించి, విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 6వ. తరగతి నుండి 9వ. తరగతి వరకు కొనసాగుతున్న ఉన్నత లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడితో ఆరా తీశారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రానున్న వార్షిక పరీక్షలకు ఇప్పటినుండే విద్యార్థులను సంసిద్ధం చేసేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఉన్నతి లక్ష్యాలను అధిరోధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలతో విద్యార్థుల బోధన అభ్యసనాలను మరింతగా అభివృద్ధి పరచాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. తదానంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడు హక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, "ఉన్నత చదువులు చదివి పెద్దస్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, మంచి విలువలు, నైపుణ్యాలు కూడా అలవర్చుకోవాలని విద్యార్థులకు స్పష్టంగా చెప్పారు. క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి ఎప్పుడూ తాము అందుబాటులో ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పాఠశాలకు విద్యార్థులు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలన్నారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయ్యకుండా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి వివరాలను తల్లిదండ్రులకు వెల్లడించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

పదవి విరమణ పొందిన అనంతరం వారి శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

ఇటీవల పదవి విరమణ పొందిన పలువురిని ఆయన బుధవారం రాత్రి కలిసి సన్మానించారు. చందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ప్రతాప్ రెడ్డిని తన నివాసంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కలిసి శాలువాలతో సన్మానించి సత్కరించారు.



అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన మేఘారెడ్డిని వనపర్తి శాసనసభ్యులు తన నివాసంలో కలిసి మేఘా రెడ్డి దంపతులిద్దరిని శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం పంచాయతీరాజ్ డిఈఈ గా పదవీ విరమణ పొందిన బండారి శ్రీనివాస్ ని తన నివాసంలో బుధవారం కలిసి వారి దంపతులిద్దరికీ శాలువాలతో సన్మానించారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల్లో చేరిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పదని పదవీ విరమణ పొందిన అనంతరం వారి శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, లక్కాకుల సతీష్ , మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఎస్ ఎల్ ఎన్ రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కన్న తండ్రి ఎందుకు చనిపోయాడు... ఆ ముగ్గురు చిన్నారులు ఏమైపోయారు....?

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 3:



తండ్రి మరణంతో ఆ ముగ్గురు చిన్నారులు ఏమైపోయారన్న కోణంలో వెల్దండ పోలీసులు పూర్తిస్థాయిలో చేపడుతున్నారు. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... గత నెల 31వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఎర్రగొండపాలెం మండలం ప్రకాశం జిల్లా కు చెందిన చెందిన వెంకటేశ్వర్లు తన భార్యతో గొడవపడి ముగ్గురు పిల్లలను బైకుపై ఎక్కించుకొని శ్రీశైలం మీదుగా వచ్చి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల%శీ% వైపు హాజీపూర్, డిండి, వంగుర్ మీదుగా వెళ్తూ వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. తండ్రి మరణం తర్వాత ఆ ముగ్గురు చిన్నారుల ఆచూకీ నేటికీ తెలియకపోవడంతో వెల్దండ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరడం అయినది. ఈ మిస్టరీ పై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నారు. 871 265756 ఎస్సై 8712661808 పిఎస్ వెల్దండ, 8712657755 సీఐ వెల్దండ, గల ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాదం నిర్వహించిన మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘ సభ్యుడు

## కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు కౌడా శ్రీనివాస్ గుప్తా

నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి. కృష్ణ సెప్టెంబర్ 3.



కౌడిపల్లిమండల కేంద్రంలో. పి ఎన్ జి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఆర్ఎంపీ డాక్టర్ రవి అన్నసంతర్పణ నిర్వహించారు తొమ్మిది రోజులపాటు వినాయకుని వద్ద నియమనిష్టలతో పూజలందుకున్న వినాయకుని వద్ద భక్తుల రద్దీ నెలకొంది. తొమ్మిది రోజులపాటు నిత్య పూజలు అందుకున్న గణేశుడు 9వ రోజు నిమజ్జనం ఉన్నందున 9 రోజులలో ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ప్రతియేటా జరుగుతుంది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సతీష్, శేఖర్, ప్రవీణ్, రాజు, ధన్ రుత్ ఉన్నారు.